**కథ**

# చెల్లియో.. చెల్లకో!

నిశ్శబ్దం రాజ్యమేలుతున్న సూచనగా, ఎక్కడా చడీ చప్పుడూ లేదు. ఎక్కడా చీమ చిటుక్కుమన్న శబ్దం కూడా వినిపించడంలేదు.

నిత్యం పాపుల హాహాకారాలతో మారుమ్రోగే నరక లోకం, అలిగిన అమ్మాయిలా మౌనం వహించింది.

హంసతూలికాతల్పం మీద శయనించిన యమధర్మరాజుకి ఆ నిశ్శబ్దం వింతగా తోచింది.

''కొన్ని దినములుగా నరక లోకం నిశ్శబ్దంగా వుంటున్నదనుకుంటానే. ఏమిటి చెప్మా ఈ వింత? పాపులపై విచారణలు లేవు. వారి హాహాకారములు లేవు'' అనుకుంటూ హంసతూలికాతల్పంమీద నుంచి లేచి గవాక్షం దగ్గరికి వచ్చి బైటకు తొంగి చూశాడు యముడు.

ఎవ్వరూ కనిపించలేదు. కనీసం మాటలైనా వినిపించలేదు.

ఏదో సందేహం వచ్చింది యముడికి.

హైదరాబాద్‌లో చంద్రబాబునాయుడు ఆఫీసుల మీదకి సడెన్‌గా చెకింగ్‌కి వచ్చినట్లు, అతనూ తన ఆఫీసుకి ఆకస్మిక తనిఖీకి బయల్దేరాడు. యమభటులు, చిత్రగుప్తుడు సరిగా పని చేస్తున్నారో లేదోనన్న అనుమానంతో.

నరకలోకం చేరిన మనుషుల్ని శిక్షిస్తూ వుండాల్సిన యమభటులంతా గుంపులు గుంపులుగా చేరి ఆడుకుంటున్నారు.

ఉద్యానవనంలో ఒక చెట్టు కింద కొంతమంది గోళీలాడుకుంటూ కనిపించారు యముడికి.

''హతోస్మి! ఏమి ఈ వింత? వీరికి ఇంత విరామ సమయమెక్కడిది గోళీలు ఆడుకొనుటకు?'' ఆశ్చర్యపోతూనే ముందుకు నడిచాడు యముడు.

కొలనుగట్టుమీద కూర్చుని ఇద్దరు యమభటులు తీరిగ్గా చదరంగం ఆడుకుంటున్నారు. ఆ ప్రక్కన మరి కొంతమంది క్రికెట్ ఆడుకుంటున్నారు.

''మానవుల క్రికెట్ పిచ్చి వీరికి పట్టినది'' యముడు కోపంగా చూశాడు క్రికెట్ ఆడుతున్న యమభటులవైపు.

నిశ్శబ్దంగా చుట్టూ చూస్తూ మరికాస్త ముందుకు నడిచాడు. అక్కడ మరికొంతమంది వాలీబాల్ ఆడుకుంటున్నారు. ఇంకొంతమంది పక్కనే వున్న చెట్టు నీడన నిద్రపోతున్నారు.

ఎవరూ యమధర్మరాజుని గుర్తించే స్థితిలోలేరు. అందరూ చాలా ఉల్లాసంగా, ఉత్సాహంగా క్రీడా వినోదినిలో మునిగి వున్నారు.

''ఏమి వీరి కండకావరము? వీరందరూ తమ తమ విధులను నిర్వర్తించక ఇటుల క్రీడలలో మునిగి తేలుచుంటిరి. ఏమి ఈ వైపరీత్యము? ముందెన్నడూ ఇటువంటి క్రమశిక్షణా ధిక్కారము జరగలేదే? వీరినందరినీ ఇటుల వదలివైచి చిత్రగుప్తుడు ఏమి చేయుచున్నట్లు?'' యముడు కోపంగా పెద్ద పెద్ద అంగలు వేస్తూ పాపులను విచారించే భవనంలోకి అడుగుపెట్టాడు.

చిత్రగుప్తుడు తన చిట్టా పుస్తకం మీద తలవాల్చి గుర్రుకొపెట్టి నిద్రపోతున్నాడు. యముడి ఆగ్రహం తాటాకు మంటలా భగ్గుమంది.

''చిత్రగుప్తా!'' గట్టిగా అరిచాడు యముడు.

ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు చిత్రగుప్తుడు. ఎదురుగా యముడు కోపంతో మండిపడుతూ కనిపించాడు.

చిత్రగుప్తుడి నిద్ర మత్తు కాస్తా ఎగిరిపోయింది. గబుక్కున లేచి చేతులు కట్టుకుని తల వంచుకుని నిలబడ్డాడు.

''ఏమి ఇది చిత్రగుప్తా? పాపులకు శిక్షలను విధించక మన యమభటులందరూ గోళీలు, క్రికెట్టులు ఆడుతూ ఉన్నారు. ఇక తమరేమో ఇచట కునికిపాట్లు పడుచున్నారు. ఏమైనది మీ అందరికీ?'' యముడు కోపంగా అరిచాడు.

''చిత్తం ప్రభూ! చేయుటకు పని ఏమియునూ లేక ఇటుల...'' నసిగాడు చిత్రగుప్తుడు.

''ఏమీ... చేయుటకు ఏమియునూ లేదా? పాపుల విచారణలో వారికి విధించు శిక్షలతో ఊపిరాడకున్నదని వాపోయే తమరు నేడిలా ఇటుల మాటలాడుచుంటిరి?'' మళ్లీ కోపంగా అరిచాడు యముడు.

''మీకు విన్నవించడము ఆలస్యము చేసినాను ప్రభూ! ఇటీవల కాలములో మన నరక లోకమునకు పాపుల రాక బాగుగా తగ్గినది ప్రభూ'' వినయంగా చెప్పాడు చిత్రగుప్తుడు.

''అటులైన మానవులంతా ఒక్కసారిగా మంచివారుగా మారిపోతిరా? పుణ్యకార్యములను చేసి స్వర్గమునకు పోవుచుంటిరా?'' కాస్త ఆశ్చర్యంగా అడిగాడు యముడు.

''లేదు ప్రభూ! మానవులు స్వర్గలోకమునకు కూడా వచ్చుటలేదు. స్వర్గము కూడా మన నరకమువలే ఖాళీగా వున్నది'' చెప్పాడు చిత్రగుప్తుడు.

''ఏమి ఈ విడ్డూరము? ఈ మానవులు ఇటు నరక లోకమునకూ రాక, అటు స్వర్గ లోకమునకూ పోక ఇంకే లోకమునకు పోవుచుంటిరి?'' ఆశ్చర్యంతో తల మునకలైపోయాడు యముడు.

చిత్రగుప్తుడు ఏం చెప్పాలో తెలియక తల గోక్కున్నాడు.

యముడు రెండుక్షణాలు సీరియస్‌గా ఆలోచించాడు. తల పంకిస్తూ చిత్రగుప్తుడివైపు చూశాడు.

''చిత్రగుప్తా! నువ్వు వెంటనే భూలోకమునకు వెళ్ళి మానవులు ఎందులకు స్వర్గ-నరక లోకములకు వచ్చుట లేదో, అందులకుగల కారణములేమిటో వెంటనే పరిశోధించి అసలు సమాచారమును తీసుకుని రమ్ము'' అన్నాడు అక్కడి నుంచి వెళ్లడానికి ఉద్యుక్తుడవుతూ.

''చిత్తం ప్రభూ! అటులనే చేసెదను'' అంటూనే చిత్రగుప్తుడు భూలోకానికి ప్రయాణమయ్యాడు.

★★★

రెండు రోజులు గడిచాయి.

చిత్రగుప్తుడు భూలోకాన్ని సర్వేచేసి వచ్చి యముడి ముందు నిలబడ్డాడు.

''ఏమి చిత్రగుప్తా! విషయమేమైననూ తెలిసినదా?'' తన సింహాసనం మీద కూర్చుంటూ అడిగాడు యముడు.

''తెలిసినది ప్రభూ! మొత్తము విషయమంతనూ తెలిసినది'' సంతోషంగా అన్నాడు చిత్రగుప్తుడు.

''ఏమది చెప్పుము'' ఆసక్తిగా ముందుకు వంగాడు యముడు.

''నేను రెండు దినములు భూలోకమంతయూ ముఖ్యముగా దక్షిణ ప్రాంతమునగల ఆంధ్ర రాష్ట్రమంతయూ తిరిగి సేకరించిన సమాచారము ప్రభూ ఇది. మిక్కిలి వింత గొలుపు సమాచారము ప్రభూ!'' అన్నాడు చిత్రగుప్తుడు.

''త్వరగా విన్నవించు చిత్రగుప్తా'' ఆలస్యము భరించలేనివాడులా అన్నాడు యముడు.

''చిత్తం ప్రభూ! ఆలకించుము. భూలోకమున టీవీ అను ఓ రంగుల పెట్టె వున్నది ప్రభూ. అందు చాలా ఛానెళ్ళు, ఆ ఛానెళ్ళలో అనేక సినిమాలు, సీరియళ్ళు వచ్చును ప్రభూ. అవన్నీ తిలకించుటలో మానవులు తలమునకలై వున్నారు.''

యముడు శ్రద్ధగా వింటున్నాడు.

''ఆ టీవీలో వచ్చు సీరియళ్ళు బహు విచిత్రముగా రోజుల తరబడి కాదు కాదు సంవత్సరముల తరబడి వచ్చుచున్నవి ప్రభూ! ఒక సీరియల్ ప్రారంభమై పది



సంవత్స
రవ ుులు
గడిచినదట.
అది ఇప్పుడ
ప్పుడే ముగియు సూచనలే లే ుట.
అటువంటి సీరియళ్ళు ఇంకా నేకం వున్నవట
ప్రభూ! ప్రారంభమై సంవత్సరవ గడిచినవట కానీ
ఎన్నడూ ముగుయునో వాటిని ి ్ంచుచున్న నిర్మాత
లకు కూడా తెలియదట. మరి కొన్ని సీరియళ్ళకు
అసలు ముగింపే ఉండకపోవచ నని కొందరి మాన
వుల అభిప్రాయం ప్రభూ'' ఉ ుిరి పీల్చుకోవడానిక
న్నట్లు చిత్రగుప్తుడు ఒక్క క్షణం ఆగాడు.

''చిత్రగుప్తా! ఇది ఏమి? ప్రప ంచంలోని వింతలలో
కెల్ల వింతగా యున్నది?'' విస్మ ంగా అన్నాడు.

''అవును ప్రభూ. అటులనే న్నది. ఒక-అంతము
అంటూ లేని సీరియళ్ళను వీక్షిం తూ మానవులంతా
మహా మృత్యుంజయ మంత్రమ ు పఠించుచున్నారు
ప్రభూ!'' కాస్త కోపంగా చెప్పాడు
చిత్రగుప్తుడు.

''ఆ మంత్రమునేల పఠ ుచుచుంటిరి చిత్ర
గుప్తా?'' యముడికి ఏవీ అర్థం ాక అంతా అయోమ
యంగా తోచింది.

''మరణమునకు దూరము ా నుండుటకు
ప్రభూ! మరణించినచో ఆ సీరి ళ్ళని వీక్షించు అవ
శమును మానవులు కోల్పో
దురు కదా ప్రభూ. ఒక ప్రక్కన ఆ
సీరి ళ్ళు సంవత్సరముల తర
బడి ొనసాగుచున్నవి. అవి కొనసాగు
నంత కాలము బ్రతికి వుండవలెనని మానవుల
కోరి అందువలననే వారు మృత్యుంజయ
మం ్రమును జపించుచూ మృత్యువు పాలబడ
కుం ా సురక్షితముగా వున్నారు. వారు ఇటు నరక
లోకమునకుగానీ, అటు స్వర్గలోకము
నకు ానీ రాకపోవుటకుగల కారణమి
దియే ప్రభూ'' గడగడా చెప్పాడు
చిత్రగుప్తుడు.

''ఆహా! మానవులెంత తెలివి మీరిపోయినారు''
ముక్కుమీద వేలు వేసుకుని మరీ ఆశ్చర్యపోయాడు
యముడు.

**శారద**

''సత్యము పలికి
నారు ప్రభూ. ఇటీవలి కాలమున భూలోకములో
ఎన్నియో వింతలు, విడ్డూరములు జరుగుతున్నవి
ప్రభూ!'' జనం టీవీల ముందు గమ్‌పెట్టి అతికించిన
ట్టుగా కూర్చుని గంటల తరబడి చూడ్డం గుర్తు చేసు
కుంటూ అన్నాడు చిత్రగుప్తుడు.

